నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
శనివారం | 13 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-మిరుదొడ్డి



రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాటిని మిరుదొడ్డి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పర్వతం శ్యాం కుమార్ ఆటో ద్వారా బియ్యాన్ని సేకరించి తరలిస్తున్నాడు. ధర్మారం గ్రామ శివారులో పోలీసులు తనిఖీ చేస్తున్న క్రమంలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 10.50 కిలోల పిడిఎస్ రైస్ పట్టుబడింది. ఎస్ఐపి బి. పరశురాములు తన సిబ్బందితో పట్టుకుని కేసు నమోదు చేసి పరిశోధన చేస్తున్నారు.

బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరతారనే ప్రచారం

నవతెలంగాణ-నిజాంపేట

మండలానికి చెందిన కొందరు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం జోరుగా జరుగుతుంది. గత పది సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి విధేయులుగా పనిచేస్తూ పద్మా దేవేందర్ రెడ్డికి అత్యంత నమ్మకంగా పనిచేసిన వ్యక్తులే కాంగ్రెస్ పార్టీలో చేరుతారని విశ్వసనీయ సమాచారం. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎత్తున నష్టం వాటల్లే ప్రమాదం ఉందని కొందరు చర్చించుకుంటున్నారు. మండలానికి చెందిన కొందరు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులు రావద్దంటూ అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. రోహిత్ రావును అసెంబ్లీ ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని కంకణం కట్టుకున్న నాయకులే ఇప్పుడు పార్టీలోకి వస్తావంటూ పైరవీలు చేస్తున్నారు. రాజకీయాలలో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని చెప్పొచ్చు. ఏదిఏమైనా ఈ పార్లమెంటు ఎన్నికలలోపు బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎత్తున నష్టం జరుగుతుందని పలువురు చెప్పకనే చెప్తున్నారు. రాజకీయాలలో ఏదైనా జరగొచ్చు అంటూ పలువురు మండల స్థాయి నాయకులు చర్చించుకుంటున్నారు.



14 వరకే నూతన ఓటర్లుగా నమోదుకు గడువు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి

18 సంవత్సారాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ నెల 14వ తేది లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ నెల 14వ తేది వరకు ఓటరుగా నమోదుకు ఇంకా రెండు రోజులే సమయం ఉన్నందున అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 1 వ తేది వరకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల ఫారం -6 ను నింపి సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు కొత్తగా ఓటర్ నమోదు కొరకు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా ఆన్లైన్ దరఖాస్తు యాప్‌లో ఆధార్ కార్డు లేదా ఎస్ ఎస్ సి మార్కు మెమో ఆధారంగా కొత్త ఓటర్ల కొరకు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో తప్పకుండా పాల్గొని తమ ఓటును వినియోగంచుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా, నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేయాలని, పోలింగ్ శాతన్ని పెంచాలని కోరారు. ఓటరు జాబితాలో ఓటు ఉన్నది లేనిది పరిశీలించుకొని , లేని పక్షంలో ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు, ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు కోరారు.



బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-న్యాల్కల్

మండల మాజీ జెడ్పీటీసీ, సీనియర్ నాయకులు చంద్రప్ప బీఆర్ఎస్‌ను వీడి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్, మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్‌లో పార్టీలో చేరారు. వారితోపాటు గంగ్వార్, వడ్డీ, చాల్కి, అత్నూర్, హుసేల్లితోపాటు పలు గ్రామాల నుంచి పెద్దఎత్తున కాంగ్రె స్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి సురేష్ షెట్కార్, చంద్రశేఖర్‌లు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వాని ంచారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ అభ్యర్థికి, మాజీ మంత్రికి కాంగ్రెస్ నాయకులు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. వారిని గుంజేటి చంద్రప్ప మర్యాదగా శాలువాతో సన్మానించారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ కాంగ్రె స్‌లోకి చేరికలు జోరందుకోవడంతో.. పార్టీ శ్రేణుల్లో నూత నోత్సాహం నిండుతున్నది. కాంగ్రెస్‌లో చేరిన వారిలో శివరాజ్, గడిల వీరన్న, శివ కుమార్, గంగావార్ చంద్రప్ప పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, జగన్నాథ్ రెడ్డి, గౌసోద్దీన్, టేకూర్ నాగేష్, బలవంత్ రెడ్డి, వడ్డీ సునీల్, అశ్విన్, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.



నిప్పంటుకుని ఈత తాటి వనం దగ్ధం

- గీత కార్మికులకు న్యాయం చేయాలి

-గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ పొట్లపల్లి గ్రామాల సరిహద్దులోని ఈత తాటి చెట్ల వనానికి ప్రమాదవశాత్తు నిప్పంటుకుని ఈత, తాటి వనం దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న గీత కార్మిక సంఘం నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా గీత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణ కల్లు గీత కార్మిక సంఘానికి చెందిన భూమి 10 ఎకరాల్లో తాటి ఈత వనం 20 ఏళ్ల వయసున్న చెట్లు ఉన్నాయన్నారు. నిప్పంటుకోవడంతో కల్లుగీత కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఈ విషయంలో విచారణ చేసి గీతా కార్మికులకు న్యాయం చేయాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు, వేల్పుల రాజు , గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, కోయిడ శ్రీనివాస్ గౌడ్, పాకాల సమ్మయ్య గౌడ్, పచ్చిమట్ల పెద్ద రవి, పూదరి శ్రీనివాస్, పూదరి రవీందర్ గౌడ్, పూదరి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న నలుగురు యువకుల అరెస్ట్

4 సెల్‌ఫోన్లు, గంజాయి ప్యాకెట్లు, మద్యం సీసాలు పల్సర్ బైక్ స్వాధీనం

నవతెలంగాణ-కొల్చారం

కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తా సమీపంలోని పంట పొలాలలో గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేయగా పోతంశెట్టిపల్లి చౌరస్తా సమీపంలోని పంట పొలాలలో గంజాయి సేవిస్తున్న మెదక్ మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు, కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామానికి చెందిన ఒక యువకుడు, పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఒక యువకుడు పట్టుబడినట్లు సమాచారం. వీళ్ల దగ్గర నుంచి నాలుగు సెల్ ఫోన్లు, గంజాయి ప్యాకెట్లు, మద్యం సీసాలు, ఒక పల్సర్ బైక్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. వీరిని అరెస్టు చేసి కొల్చారం పోలీస్ స్టేషన్‌కు తరలించి కొల్చారం పోలీసులకు అప్పగించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

16న సంగారెడ్డిలో కేసీఆర్ బహిరంగ సభ

దూకుడు పెంచిన బీఆర్ఎస్

- ఎన్నికల సన్నాహకాల్లో అంతా తానై నడుపుతున్న హరీశ్‌రావు
- ఉమ్మడి మెదక్ జిల్లా అంతటా సిద్దిపేట మార్క్ వ్యూహాలు
- మెదక్, జహీరాబాద్ లోక్‌సభ సిట్టింగ్ స్థానాలపై ప్రత్యేక దృష్టి
- కరువు, రైతాంగ సమస్యలపై పోకస్
- కాంగ్రెస్ హామీల వైఫల్యాలపై విమర్శనాస్త్రాలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. మెదక్, జహీరాబాద్ రెండు సిట్టింగ్ ఎంపీ స్థానాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. మాజీ మంత్రి హరీశ్‌రావు అంతా తానై ఎన్నికల సన్నాహకాల్ని నడుపుతున్నారు. సిద్దిపేట మార్క్ వ్యూహాల్ని ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ సీఎం కేసీఆర్ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. కరువు, రైతాంగ సమస్యలపై పోకస్ పెట్టి రాష్ట్ర ప్రభుత్వ వైపల్యాలను ప్రజల్లో ఎండగట్టే ప్రయత్నం కనిపిస్తుంది. కాంగ్రెస్ అమలు చేయలేని ఎన్నికల హామీల్ని ప్రస్తావిస్తూ ప్రజల్లో సానుభూతిని పొందేలా బీఆర్ఎస్ ముందుకు సాగుతోంది.

సొంత ఇలాకలో పట్టు నిలుపుకునే వ్యూహాలు..

మెదక్, జహీరాబాద్ రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో 14 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. వీటిల్లో ఏనిమిది చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలున్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ముగ్గురు కూడా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోనే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోకజవర్గాలకు గాను మెదక్ తప్ప ఆరు చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. దీంతో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ తమ కంచుకోటగా బావిస్తుంది. కేసీఆర్, హరీశ్‌రావు సొంత ఇలాక అయిన మెదక్ లోక్‌సభ స్థానంలో ఏలాగైనా గెల్చి తీరాలన్న పట్టుదలతో గులాబీ దళం ఎన్నికల కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అత్యధిక మంది ఎమ్మెల్యేలుండడమే కాకుండా ఓట్ల పరంగా చూసినా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పోలైన ఓట్ల కంటే బీఆర్ఎస్ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు అధికంగా ఉన్నాయి. 2 లక్షల ఓట్ల వరకు బీఆర్ఎస్‌కు మెజార్టీ వచ్చింది. అందులో దుబ్బాకలో 55 వేలు, సిద్దిపేటలో 65 వేలు, గజ్వేల్‌లో 45 వేల ఓట్ల మెజార్టీ వచ్చినందున పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే పద్ధతిలో ఓట్లు పొందాలని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పావులు కదుపుతున్నారు. ఆర్థిక వనర ులున్న మాజీ కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డిని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దించింది. ఎంపీ అభ్యర్థికి వందల కోట్లు ఖర్చు చేయగలిగే ఆర్థిక పరిపుష్టి ఉన్నందున బీఆర్ఎస్ క్యాడర్ చేజారి పోకుండా ఉంటున్నారనే చర్చ ఉంది. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో సైతం రెండు సార్లు గెలిచనందున మూడో సారి కూడా గెలిచి తీరాలన్నట్లుగా పనిచేస్తున్నారు. నిజామాబాద్, కామారెడ్డి, జక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాల్లో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఎన్నికల బాధ్యతలు చూస్తున్నారు. ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ సైతం ఆర్థికంగా వనరులున్న వ్యక్తే కావడంతో ప్రత్యర్థులకు ధీటుగా ఖర్చు చేసే అవకాశముందంటున్నారు. ఈ నియోజకవర్గంలో రెండు చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలున్నారు.

సిద్దిపేట మార్క్ వ్యూహాలు సిద్దం..

మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఉన్న పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో సిద్దిపేట మార్క్ ఎన్నికల వ్యూహాల్ని అమలు చేయనున్నట్లు తెలు స్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సిద్దిపేటకు చెందిన హరీశ్‌రావు అనుచర గణమే ఎన్నికల వ్యూహాల్ని అమలు చేసింది. ఆయా నియోజకవర్గాలకు ఎంపిక చేసిన వ్యక్తులు నియోజకవర్గ కేంద్రంలో మకాం వేసి తెరచాటు వ్యూహాలన్నీ నడిపారు. పార్టీ క్యాడర్, లీడర్ల పనిని పరిశీలిస్తూ లోపోల్స్ ఉంటే సరి చేయడం, ప్రత్యర్థి పార్టీలోని అసంతృప్తిల్ని రహస్యంగా కలిసి తమకు అనుకూలంగా మార్చుకోవడం, సామాజిక వర్గాల వారిగా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయడం, అన ుకూల, ప్రతికూల అంశాలను పసిగట్టి నష్టనివారణ చర్య లకు పూనుకోవడం వంటి వ్యూహాల్ని నడిపారు. రాష్ట్ర మం తటా బీఆర్ఎస్‌కు ఎదురుగాలి వీచింది. కానీ..! ఉమ్మడి మెదక్ జిల్లాలో మాత్రం అనుకూల ఫలితాలు రాబట్టింది. హరీ శ్‌రావు వ్యూహ ప్రతి వ్యూహాలు ఫలించడం వల్లనే గెల్వ లేని పరిస్థితులున్న సంగారెడ్డి, పటాన్‌చెరు, నర్సాపూర్, జహీరాబాద్ స్థానాల్లో సైతం బీఆర్ఎస్ గెల్చింది. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లోనూ అంతా తానై హరీశ్‌రావు బాధ్య తలు మోస్తున్నారు. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశాలన్నింటికీ హరీశ్‌రావు హాజరయ్యారు. మండల స్థాయి, యువజన, ఇతర విభాగాల సమావేశాల్లోనూ ఆయనే పాల్గొంటూ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు.

16న సంగారెడ్డిలో కేసీఆర్ సభ

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 16న సంగారెడ్డిలో బీఆర్ఎస్ ఎన్నికల సభ నిర్వహించనుంది. ఈ సభకు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరుకాను న్నారు. కేసీఆర్ సభ ఏర్పాట్ల కోసం సుల్తాన్‌పూర్, సింగూర్ చౌరస్తాలో స్థలం ఎంపిక చేశారు. స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ కేసీఆ ర్ సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పార్లమెంట్ నియో జకవ ర్గ స్థాయి ఎన్నికల సన్నాహాక సమావేశం తర్వాత అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ సమావేశాలు జరిపారు. ఆ తర్వాత అన్ని మండల స్థాయి సమావేశాలు జరుపుతున్నారు. అవి పూర్తయిన చోట యువత, మహిళా, రైతు, మైనార్టీ వంటి విభాగాల సమావేశాలు కూడా నడుపుతుంది. ఇత ర పార్టీల కంటే సమావేశాల నిర్వహణలో బీఆర్ఎస్ ముం దుంది.అదే జోష్‌ను కొనసాగిస్తూ బహిరంగ సభకు సిద్ధమైంది.

మాజీ మంత్రిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

- తమది కేసీఆర్ వర్గమే..
- పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను దూరంపెడుతున్నాడు
- పార్టీకి నష్టం కలిగించే పనులు చేస్తున్న వంటేరు
- మాజీ మంత్రి దృష్టికి తీసుకు వచ్చిన నాయకులు



నవతెలంగాణ-మనోహరాబాద్

పార్టీకి నిజాయితీగా పనిచేస్తున్న కార్యకర్తలను దూరం పెడుతూ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పనిచేసిన కార్యకర్తలను దగ్గరకు తీస్తూ గ్రూపు రాజకీయాలను వంటేరు ప్రతాప్‌రెడ్డి చేపడుతున్నారని వ్యతిరేక వర్గం నాయకులు మాజీ మంత్రి హరీశ్‌రావును దృష్టికి తీసుకువచ్చారు. తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డిల ఆధ్వర్యంలో వంటేరు ప్రతాప్‌రెడ్డి వ్యతిరేక వర్గం భారీ ఎత్తున కలిసి సిద్దిపేటకు శుక్రవారం తరలివెళ్లారు. వంటేరు ప్రతాప్‌రెడ్డి తూప్రాన్ మండలంలో గ్రూపు రాజకీయాలను చేపడుతున్నాడని ఆయనకు అనుకూలంగా ఉన్నవారితో కలిసి, కేసీఆర్ కోసం పనిచేసే తమ లాంటి నిజమైన కార్యకర్తలను విస్మరిస్తున్నట్లు వారు మాజీ మంత్రి హరీష్‌రావ్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిసింది. అలాగే తూప్రాన్ మున్సిపల్‌లో ముందుగా గ్రూపులను తయారు చేసింది ఆయనేనని కౌన్సిలర్లను విడదీసి బీఆంఎస్‌లోనే కాకుండా ఇతర పార్టీకి పంపిన వ్యక్తి వంటేరు ప్రతాప్‌రెడ్డి అని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలను దూరంగా ఉంచుతున్నాడని పార్టీకి పనిచేయని వారిని వెంటపెట్టుకుని తన క్యాడర్‌ను కాపాడుకోవాలనే ఆలోచనతో ఉన్నట్టు వారు తెలిపారు. గతంలో కేసీఆర్‌పై పోటీచేసిన సమయంలో ఆయన వెంట ఉన్న ఎవారిని కాపాడుకోవాలని, వారినే దగ్గరకు తీస్తున్నాడన్నారు. దాంతో ఆయన క్యాడర్‌ను కాపాడుకోవాలని చూడడంతో పాటు నిజాయితీగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే తమ లాంటి నాయకులు కార్యకర్తలను దూరంగా ఉంచు తున్నారని, వీరంతా పార్టీలో నుంచి వెళ్లిపోవాలనే లక్ష్యంతో వంటేరు పని చేస్తున్నట్టు ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలి పారు. పార్టీని నాశనం చేయడమే లక్ష్యంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి పనిచేస్తున్నాడని, పార్టీ కోసం పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత తమరిపై ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావును కోరినట్టు తెలిపారు. తూప్రాన్ మండలం, మున్సిపల్ నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చారు.



బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు లింగ సత్యనారాయణలు శుక్రవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోనే సామాజిక న్యాయముందన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణాలకు మెదక్ పార్లమెంటు టికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని కులాలకు తమషా ప్రకారం పార్లమెంటు సీట్లు ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాద్యాక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, మండలాద్యక్షులు కనకయ్య గౌడ్, నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, సాయిరెడ్డి జితేందర్ రెడ్డి,ర్యాకం యాదగిరి, తదితరులున్నారు.



యువ బేరి సభను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-దౌల్తాబాద్

మే 13న సాధారణ పార్లమెంటు ఎన్నికల్లో గులాబి జెండా మెదక్ గడ్డపై మరోసారి ఎగరవేయడం కోసం మనమంతా ఏకమై ముందుకు సాగాల్సిన అవసరం ఎంతగానో ఉందని మండల యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ కలిలొద్దీన్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో నిర్వహించే యువభేరి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. అదే మాదిరిగా మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి హాజరవుతున్నారు.

మనువాదాన్ని ఓడిద్దాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

మెదక్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని పునఃస్థాపించాలి

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-మెదక్

మనిషిని మనిషిగా చూడలేని మనువాదాన్ని ఓడించి ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో డిబిఎఫ్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మహనీయులైన పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్‌ల జయంతి మహత్సోవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమాన్ని చేపట్టామని తెలిపారు. విద్య, ఉద్యోగం, ఆస్తులు, సంపదలను రాజకీయ అధికారాన్ని అణగారిన వర్గాలకు మనువాదం దూరం చేసిందన్నారు. మానవ హక్కులను అందించిన రాజ్యాంగాన్ని 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని పదేపదే ప్రకటిస్తున్న కేంద్ర మంత్రుల కుట్రలను అర్థం చేసుకొని రానున్న పార్లమెంటు ఎన్నికలలో బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. గత పదేళ్లుగా మోడి ఇచ్చిన ఏ హామిని నేరవెర్చలేదన్నారు. అలాగే మెదక్ పట్టణంలో ముందుగా ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తీసివేసి ఇప్పటివరకు పున:స్థాపించకుండా ఉండడం సిగ్గుచేటన్నారు. వెంటనే మెదక్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె. మల్లేశం, దళిత నేతలు రామస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు బాల్ రాజు, బీసీ సంఘం నాయకులు మొహన్, సంజీవ్, ఇసాక్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్, జర్నలిస్టు నాగరాజు, నర్సింలు, పోషయ్య, కుమార్, ప్రభు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నార్సింగి

ఎదురు ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్ర పరిధిలోని జాతీయ రహదారి 44పై కట్ట మైసమ్మ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం బాలాజీనగర్‌కు చెందిన మదూరి రమేష్ (50) ఈనెల 11న సాయంత్రం మిర్జాపల్లిలో పనులు ముగించుకుని తన స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై బయలు దేరాడు. మార్గమధ్యంలో నార్సింగి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై కట్ట మైసమ్మ వద్దకు చేరుకోగానే నార్సింగి పట్టణ కేంద్రానికి చెందిన మియాపురం లక్ష్మీనారాయణ (58) రాంగ్ రూట్లో తన టీవీయస్ ఎక్సెల్ బండిని అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి రమేష్‌ను ఢీకొట్టాడు. బలంగా ఢీ కొట్టడంతో ఇద్దరు వాహన దారులు రోడ్డుపై పడి ఇరువురికి గాయాలయ్యాయి. రమేష్ ఎడమ చెంపకు, కుడి భుజానికి, ఎడమ మోకాలుకు, కుడి పాదానికి తీవ్ర గాయాలయ్యాయి. లక్ష్మీనారాయణ తలకు, ఎడమ కాలుకు తీవ్ర గాయాలు కాగా ఇరువురికి పోలీసులు చికిత్స కోసం రామాయంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. లక్ష్మీనారాయణ పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి వైద్యులు హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని సూచించారు. గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా లక్ష్మీనారాయణ మార్గ మధ్యంలోనే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని రామాయంపేట ఆసుపత్రికి తరలించారు. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
శనివారం | 13 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

రోడ్డు పైనే ఆర్‌డీసీ కాంక్రీటు పరిశ్రమ వ్యర్థాల పారబోత

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం, బాచుపల్లి సరిహద్దు ప్రాంతం బొల్లారం పోలీసు స్టేషన్‌కి సమీపంలో బాచుపల్లికి చెందిన ఆర్‌డీసీ కాంక్రీటు పరిశ్రమకు చెందిన వ్యర్థాలను ట్రాక్టర్లల్లో తెచ్చి నడిరోడ్డుపై పారబోశారు. ప్రతి నిత్యం ఏదో ఒక పరిశ్రమ రోడ్డుకు పక్కనే వ్యర్థాలను పారబోయడం ఇక్కడ పరిపాటుగా మారింది. దాంతో ఎక్కడ చూసినా వ్యర్థాల కుప్పలే కనుబడుతున్నాయి. మున్సిపల్ అధికారులు స్పందించి పరిశ్రమ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి పరిశ్రమ వ్యర్థాలను రాంకీకి తరలించాలని, రోడ్లపై పారబోస్తే జరిమానాలు విధిస్తామని వారికి తెలియజేసి మరోసారి వ్యర్థాలను పారబోయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వినూత్నంగా ఎంపీ బీబీ పాటిల్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ జోగిపేట మున్సిపాల్టీలో జహీరాబాద్ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ శుక్రవారం ఉదయం వినూత్నంగా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. వ్యాపార, వాణిజ్య, హెూటల్స్, ఆటో, ఆర్టీసీ బస్సు, కూరగాయల మార్కెట్లో ఎన్నికల ప్రచారం చేశారు. బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు రమేష్ బసవరాజ్, జగన్నాథం, ప్రభాత్, సుమన్, గాజుల నవీన్, భూమయ్య, పట్టణ అధ్యక్షులు శివశంకర్, నాయకులు కడల రాములు, ప్రసాద్, ఆంజనేయులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా డీసీఎంఎస్ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్, సినీ నిర్మాత మల్కాపురం శివకుమార్ జన్మదిన వేడుకలను జహీరాబాద్‌లోని అతిథి హెూటల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ న్యాల్‌కల్ మండలాధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో నాయకులు, మాజీ సర్పంచులు, అభిమానులు శివకుమార్‌తో కేక్ కట్ చేయించి.. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్ల జీవించాలని.. మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, భాస్కర్, హద్నూర్ ప్రవీణ్, మల్గి మాజీసర్పంచ్ మారుతి యాదవ్, అభిమానులు ఉన్నారు.



'రన్ ఫర్ అంబేద్కర్'ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

'రన్ ఫర్ అంబేద్కర్' కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం కరపత్రం పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఐబీ నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు రన్ కొన సాగుతుందన్నారు. నేటి యువతకు అంబేద్కర్ చేసిన త్యాగా లు, కృషి, ఆయన విజ్ఞానం తెలపడానికి ఈ రన్ నిర్వహిస్తు న్నామన్నారు. యువకులు, అంబేద్కర్ వాదు లు, పుర ప్రము ఖులు, మేధావులు పెద్ద ఎత్తున విచేసి రన్‌లో పాల్గొని విజ యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి నాయకులు దమ్మగల్ల మురహరి, జేల్ల సురేష్, రాజు నాయక్, బికి బాలు, ప్రమోద్ లు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో ఇంటర్ విద్యార్థిని మృతి

నవతెలంగాణ-కోహిర్



కరెంట్ షాక్‌తో ఇంటర్ విద్యార్థిని మృతి చెందిన ఘటన కోహిర్ మండలంలోని సజ్జాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ కృష్ణయ్య, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బ్యాగరి అశోక్ కూతురు చందన(16) ఇంటర్మీడియట్ చదువుతున్నది. అయితే మిద్దెపై నుంచి వెళ్తున్న సర్వీస్ వైర్ తేలి.. సీకులకు తాకి కరెంట్ పాస్ అయింది. ఇది గమనించని చందన్ ఆ సీకులను పట్టుకోవడంతో కరెంటు షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి తండ్రి అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి



నవతెలంగాణ-సంగారెడ్డి

మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్థంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) సంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆకాష్ మాట్లాడుతూ.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశపు ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. మైసూరు సంస్థానానికి 1912 నుండి 1918 దివానుగా పనిచేశాడన్నారు. 1955లో ఆయనకు భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించిందన్నారు. ఆయన ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున ఐదో కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ బిరుదునిచ్చి సత్కరించిందన్నారు భారతదేశంలో ఆయన జయంతి రోజైన సెప్టెంబరు 15ను ఇంజనీర్స్ డేగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి మోక్షగుండం విశ్వేశ్వరయ్య అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తానాజీ, దినేష్, నిఖిల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-మనూర్

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ యువజన నాయకులు సాగర్ శెట్కార్ అన్నారు. మనూర్ మండల కేంద్రంలో యువకుడు రాజు తన పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సాగర్ శెట్కార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టినరోజున ఇలాంటి మంచి పనులు చేయ డం గొప్పవిషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో యువకులు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ పాటిల్, నిరంజన్, రవీందర్, రహీమ్, పండరి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SANGAREDDY
SO.OP.NO.4 OF 2024
Between:
B.Jeevana jyothi ...Petitioner
And
Life insurance Corporation of India limited ...Respondents
NOTICE
1. Life Insurance Corporation of India Limited, Rep. By its Manager, Ramachandrapuram Branch Office at P.B.no.4, Main Road, Ramchandrapuram, Sangareddy District-533 255, TS.
2. All Concerned ... Respondents
Take Notice In the above SO.OP 4 of 2024 filed by petitioner to grant of succession certificate U/S 372 of Indian Succession Act 1925. To declare the petitioner is a successor and legal representative of deceased B.Nageshwara rao died on Date: 2-1-2018 and her mother B.vijaya lakshmi also died in the year 2017 at tellapur village and the same has been posted on 1-5-2024 at 10:30 A.M for the appearance of all concerned persons in the Hon'ble court. Hence i hereby call upon you by this notice to appear any person or persons or concerned persons in the above case Date and time. Otherwise matter will be proceed according to law.
// BY ORDER OF THE COURT //
M.NARAYANA
T.BUCHAIAH
ADVOCATES
Sangareddy
Cell No:9966610356
Date: 12-4-24
Place: Sangareddy

PUBLIC NOTICE
This is to inform to the General public at large that my clients Sri.Mohd.Sattar and Sri.Mohd. Shareef, sons Khaja, R/o.H.No.1-96/1& 1-96/2, Hostel Gadda, Chintalpally, Sangareddy Mandal and District, are the absolute owners and possessors of the House No.1-96/1 & 1-96/2, constructed on open plot No.28 and 39, in Sy.No.53, admeasuring 325 Sq.Yards, situated at Chintalpally Village, Sangareddy Mandal and District, they purchased the above plots under a registered Sale Deed No.2196/2005, dt: 28-2-2005, registered with the SRO Sangareddy. That my clients states that they lost the original link document i.e. registered Sale Deed No.3021/1980, dt:27-12-1980, registered with the SRO Sanga reddy, while they are travelling in Sanga reddy town. That my clientshere by request any person who found above said documentmay return to under signed here in, if any person claiming any right, interest or any objectionsin respect of the above said property may raise objections or contact me within 7 days of this publication, otherwise no claims will be entertained thereafter.
K.VIJAY KUMAR,
ADVOCATE,
SANGAREDDY
CELL: 9440398966

తాగునీటి సమస్య తీరేనా?

- తాగునీటి సరఫరా పంచాయతీల బాధ్యతే
- మిషన్ భగీరథ సప్లై ఉన్న మంచి నీరు అందట్లే!
- సమస్యాత్మక గ్రామాలను గుర్తించని అధికారులు
- క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడితేనే పరిష్కారం

నవతెలంగాణ-ఝరాసంగం

రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతోంది. వేసవి గాలులు విస్తున్నాయి. అప్పుడే తాగునీటి తాపం మొదలైంది. మిషన్ భగీరథ పథకం ఉన్నా పూర్తిస్థాయిలో పనిచేయలేని పరిస్థితి. అనేక చోట్ల పైపులు పగిలిపోయి.. లీకేజీలు మిగిలిపోయాయి. వీటిని సరిచేస్తేనే రానున్న వేసవిలో తాగనీటి తాపం తీర్చేందుకు ఆస్కారం ఉంటుంది. మరోపక్క ప్రభుత్వం గ్రామాల్లో ఇంటింటికి తాగునీటి సరఫరా బాధ్యతను పంచాయతీలకే అప్పగించింది. ఇందుకు 15వ ఆర్థిక సంఘం నిధులను ఇందుకోసం వెచ్చించాలని గతంలో ప్రభుత్వం సూచించింది. మరోపక్క తాగునీటి ఎద్దడి నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ఆదేశించింది. అంతేకాకుండా ప్రభుత్వం నియోజకవర్గానికి రూ.10 కోట్ల చొప్పున ప్రత్యేక అభివృద్ధి నిధులు(ఎస్‌డీఏఫ్) మంజూరు చేయాలని తెలిపినట్లు సమాచారం. ఇందులో రూ.కోటి తాగునీటి సమస్యను తీర్చేందుకు వినియోగించాలని స్పష్టం చేసింది. అందుకు అనుగుణంగా అధికార యంత్రాంగం మండలంలోని పైప్లైన్లు, లీకేజీల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టడం లేదు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఊరూరా ట్యాంకులు నిర్మించి, ఇంటింటికి నల్లాలు బిగించింది. కానీ తాగునీటి సరఫరాలో లోపాలు మాత్రం పరిష్కారం కావడం లేదు. ఇప్పటికీ అనేక గ్రామాలకు రోజువారీగా సరఫరా కాని పరిస్థితి నెలకొంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు చేతిపంపులు, బావులను ఆశ్రయిస్తూ తాగునీటి తాపం తీర్చుకు ంటున్నారు. ఇది వరకు గ్రామాల్లోకి ట్యాంకులకు నీటి సరఫరాతో పాటు అక్కడ్నుంచి ఇంటింటికి సరఫరా చేసే బాధ్యత కూడా గుత్తేదారుల చేతిలోనే ఉండేది. దీంతో వారి నిర్లక్ష్యం కారణంగా సక్రమంగా నీటి సరఫరా కావడం లేదనే ఆరోపణలున్నాయి. తాజాగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు దీరడంతో తాగునీటి సమస్యపై దృష్టి కేంద్రీకరించింది. గ్రామాల్లో ఇంటింటికి తాగునీరు సరఫరా చేసే బాధ్యతను ఆయా పంచాయతీలకే అప్పగించింది. ఇందుకు పల్లెలకు వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకోవాలని సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

సమస్య తీరేనా..?

మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉండగా అనేక గ్రామాల్లో కొత్త ట్యాంకుల నిర్మాణాలు చేపట్టారు. వీటి పరిధిలోని ట్యాంకులు నిర్మించి పైప్లైన్లు వేయడంతో పాటు ఇంటింటికి నల్లా కనెక్షన్లు అందించారు. కానీ చాలా గ్రామాల్లో సక్రమంగా నీటి సరఫరా జరగడం లేదు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ తీసుకొచ్చిన నాటి నుంచి వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు. దీంతో మరమ్మతులు సరిచేసేందుకు అధికారులు అష్టకష్టాలు పడాల్సి వచ్చేది. తాజాగా ఏర్పడిన ప్రభుత్వం ఎస్‌డిఎఫ్ కింద వేసవిలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు ప్రత్యేకంగా నిధులు ఖర్చు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో పైప్లైన్లు, లీకేజీల సమస్యలు పరిష్కరించేందుకు ఆస్కారం ఉంటుంది.

లీకేజీలతో తరచూ ఇబ్బంది..నీటి వృథాపై కట్టడి కరువు



మండల వ్యాప్తంగా మిషన్ భగీరథ పథకం అస్తవ్యస్తంగా మారింది. ఈ పథకం ప్రారంభమై సుమారు ఐదేండ్లకు పైబడి కావస్తున్న పూర్తిస్థాయిలో నీటి ఎద్దడి తీర్చడం లేదు. గ్రామాలకు వెళ్లే పైప్లైన్లు పగిలిపోవడం... పల్లెల్లో వేసిన అంతర్గత పైప్లైన్లు కూడా లీకేజీలు కావడంతో నీరంతా వృథాగా పోతోంది. కొన్ని రోజుల వరకు సరఫరా నిలిచిపోతున్న సందర్భాలు కూడా లేకపోలేదు. ముఖ్యంగా మెదపల్లి, ప్యారవారం, దేవరంపల్లి, క్రిష్ణపూర్, ఈదులపల్లి తదితర గ్రామాలల్లో మరింత అస్తవ్యస్తంగా మారింది. రెండు, మూడు రోజులకు ఒక్కసారైనా నీటి సరఫరా జరుగదంలేదని ఆయ గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ప్యారవరం, మేదపల్లి గ్రామాలకు సరఫరాలో తరుచూ అంతరాయం ఉంటుందని అక్కడి ప్రజాప్రతినిధులు పలుమార్లు మండల సర్వ సభ్య సమావేశాల్లో లేవనెత్తడం చర్చనీయాంశంగా మారుతోంది. మొత్తం మీద మిషన్ భగీరథ ట్యాంకులు నిర్మించి ప్రదర్శన ట్యాంకులుగా మిగిలిపోయాయి అనడంలో ఎలాంటి సంయమనం లేదు. వీటిని పరిష్కరిస్తేనే ఈ వేసవిలో తాగునీటి తాపాన్ని ఆస్కారం ఉంటుందనే అభిప్రాయం ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. మరొక నీటి సౌకర్యం ఎక్కువగా ఉన్న గ్రామాలలో నీటి వృథాను కట్టడి చేయడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు లేకపోలేదు. ఈ విషయమై మిషన్ భగీరథ అధికారులకు వివరణ కోరగా.. మిషన్ భగీరథ పథకం నిధులపై ప్రపోజల్ సబ్మిట్ చేయడం జరిగిందని, ప్రభుత్వం నుండి ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదని, మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నీటి సౌకర్యం పై పరిశీలించామన్నారు. కాగా ఇటీవలే సీఎస్ శాంతకుమారి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. నీటి ఎద్దడి పరిస్థితులు రావొద్దనే ఉద్దేశంతో.. ప్రత్యేకంగా నిధులను విడుదల చేస్తున్నట్టు చెప్పారు. సంబంధిత అధికారులు గ్రామాలను పరిశీలించి నీటి సరఫరాకు కావాల్సిన అన్ని చర్యలను చేపట్టాలన్నారు.

మెదక్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే..

- కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీలను ప్రతీ గడపకు తీసుకెళ్లాలి

ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ

- కేసీఆర్, హరీశ్‌రావులకు కాంగ్రెస్ సత్తా చూపిస్తాం
- మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- కాంగ్రెస్ అడ్డా.. మెదక్ గడ్డ
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- అట్టహాసంగా రుద్రారం గణేష్ గడ్డ దేవాలయంలో ప్రచార రథాలకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పటాన్‌చెరు





మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గెలిచిన మెదక్ గడ్డపై తిరిగి కాంగ్రెస్ జెండాను ఎగురవేయబోతున్నామని అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారం గణేష్ గడ్డ దేవస్థానంలోఎన్నికల ప్రచార రథాలకు ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జెండా ఊపి ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌ను కాంగ్రెస్ పార్టీ ఛాలెంజ్‌గా తీసుకున్నదన్నారు. మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న మెదక్ సెగ్మెంట్‌లో ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటేలా ప్రభుత్వ ఆరుగ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లేందుకు కార్యకర్త సైనికుడిలా సమరభేరి మోగించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో నమ్మకంతో మెదక్ ఎంపీ అభ్యర్థిని గెలిపించే బాధ్యత ను తనకు అప్పగించారన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించుకోబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రేపటి నుంచి ప్రచారం ముమ్మరం కానుందని, ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసి, సంబురాలు జరుపు కునేందుకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు హీత బోధ చేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే పోటీ..

- మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

ఈ ఎంపీ ఎన్నికలలో మెదక్ పార్లమెంటు పరిధిలో బిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్యే పోటీ ఉంటుందని, ఇంకో పార్టీ పేరు కూడా పలకవద్దని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఎమోషన్లకు పోయి ఆ పార్టీ వ్యక్తిని గిల్లవద్దని కార్యకర్తలకు సూచించారు. బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజ్‌కు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందని, అతని గెలుపు ఎంతో అవసరమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిద్దామన్నారు.

కాంగ్రెస్ అడ్డా.. మెదక్ గడ్డ

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అడ్డా అని మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీసీకి అరుదైన అవకాశం దక్కిందని, మిగతా అభ్యర్థులు ఇద్దరు కూడా అగ్రవర్ణ కులాలకు చెందిన వారేనని పేర్కొన్నారు. ఇందిరా ప్రాతినిధ్యం వహించిన ఈ మెదక్ సీటుపై కాంగ్రెస్ జెండా ఎగరేసేంతవరకు నిద్రపోయేది లేదన్నారు. ఊహించని విధంగా భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మైనంపల్లి హనుమంతరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పటాన్ చెరు అసెంబ్లీ ఇంచార్జ్ శ్యామ్ గౌడ్, పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మున్సిపల్, పట్టణ, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ స్థాయి సమావేశం

- హాజరుకానున్న మాజీ మంత్రి హరీశ్‌రావు
- తరలిరావాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పిలుపు

నవతెలంగాణ-పటాన్‌చెరు



లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా నేడు (శనివారం) పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో సాయంత్రం నాలుగు గంటలకు పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేసినట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో వెంకట్రాంరెడ్డి విజయానికి అనుసరించాల్సిన విధి విధానాలు, ప్రచారం తదితర అంశాలపై సమావేశంలో చర్చించునున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

జిన్నారం : నేటి బీఆర్ఎస్ శ్రేణుల సమావేశానికి జిన్నారం మండలం నుంచి పెద్ద ఎత్తున హాజరు కావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజేష్ విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, రాష్ట్ర నేత వెంకటేశం గౌడ్ లతో పాటు పలువురు ముఖ్య నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలన్నారు.



నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న వెంచర్లపై చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-గుమ్మడిదల

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న వెంచర్లపై వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలువురు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని రాంరెడ్డిబాయి గ్రామ పరిధిలో గల 164,165,167, 168, 169 సర్వే నెంబర్లలోని 29 ఎకరాల భూమిలో గత కొన్నేండ్లుగా కొంతమంది రియల్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా కనీసం పంచాయతీ కార్యాలయానికి ఎలాంటి సమాచారం ఇవ్వకు ండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భారీ ఎత్తులో అక్ర మ వెంచర్‌ను ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా ఇష్టారీతిగా వెంచర్ ఏర్పాటు చేసుకొని రోడ్ల నిర్మాణం కూడా చేపట్టి ప్లాట్లను సైతం విక్రయిస్తున్నారన్నారు. అమాయక ప్రజలు ఇలాంటి ప్లాట్లను కొనుగోలు చేసి మోసపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికా రులు వెంటనే వెంచర్ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, జగ్గారెడ్డి, శివారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, జనార్దన్ రెడ్డి, సత్తిరెడ్డి, సాయిరెడ్డి, రామ్‌రెడ్డి, బొల్లారం శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులున్నారు.

గీతంలో ఘనంగా విజేతల దినోత్సవం

- విద్యార్థులకు నియామక పత్రాల అందజేత
- స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులకు రూ.5.18 లక్షల సగటు వార్షిక వేతనం
- సెలిగో, పెగా సిస్టమ్స్ రూ.15 లక్షల గరిష్ట వార్షిక వేతనం
- ఫెడరల్ బ్యాంక్ రూ.14.13 లక్షల వార్షిక వేతనం

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని కెరీర్ గైడెన్స్ సెంటర్ శుక్రవారం విజేతల దినోత్సవాన్ని (అచీవర్స్ డేని) ఘనంగా నిర్వహించింది. ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, ఫార్మసీ, సైన్స్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విద్యార్థులకు నియామక పత్రాలతో పాటు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించడానికి సీట్లు పొందిన అభ్యర్థులకు ప్రవేశ పత్రాలను అందజేసింది. 2023-24 విద్యా సంవత్సరంలో దాదాపు 180 దేశీయ, బహుళ జాతి కంపెనీలు హైదరాబాద్ గీతమ్ లో ప్రాంగణ నియా మకాలను నిర్వహించగా, ఇప్పటినరకు 150 కంపెనీలు బీటెక్, ఎంటెక్, బీబీఏ, బీకాం, ఎంబీఏ, బీ.ఫార్మసీ, బీఎస్సీ, ఎమ్మెస్సీ, బీఏ విద్యార్థులను ఎంపిక చేసినట్టు గీతం వర్గాలు ప్రకటించాయి. కొంతమంది విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం దరఖాస్తు చేసుకుని దేశ, విదేశాలల్లోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో ప్రవేశార్హత సాధించినట్టు తెలియజేశారు. ఇప్పటివరకు అత్యధిక విద్యార్థులు ఐటీ సేవలతో పాటు పలు బహుళజాతి కంపెనీలు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలలో ఉద్యోగాలు పొందినట్టు చెప్పారు. టెక్నాలజీ విద్యార్థులు రూ.15 లక్షల గరిష్ట, వార్షిక వేతనం, మేనేజ్‌మెంట్ విద్యార్థులు రూ.14.13 లక్షలు, సైన్స్ విద్యార్థులు రూ.7.5 లక్షల చొప్పున గరిష్ట, వార్షిక వేతనాలకు ఎంపికైనట్టు తెలిపారు. మొత్తంమీద గీతం మేనేజ్మెంట్ విద్యార్థులు రూ.7.5 లక్షలు, టెక్నాలజీ విద్యా ర్థులు రూ.5.18 లక్షల సగటు వార్షిక వేతనాన్ని పొందినట్టు తెలిపారు. బీఎస్సీ చివరి ఏడాది విద్యార్థిని రీతి దత్తా చౌదరి ఐఐటీ జాయింట్ అడ్మిషన్ టెస్ట్ (జేఏఎం-2024)లో 333వ ర్యాంకు సాధించి.. జాతీయ స్థాయిలో గీతం విద్యార్థుల విద్యా ప్రతిభ, సామర్థ్యా లను చాటిచెప్పింది. అనేకమంది విద్యార్థులు ప్రఖ్యాత కంపెనీలలో ఇంటర్న్ షిప్పు పొందడమే గాక, తద్వారా మంచి ప్యాకేజీలతో పోస్ట్-ఇంటర్న్ నియామకాలు పొందినట్టు తెలిపారు. ఓ విద్యార్థి మైక్రోసాఫ్ట్ ఇంటర్న్‌షిప్‌లకు ఎంపికై మొదట్లో రూ.1.25 లక్షల సీటీసీని పొందగా, ఇంటర్న్షిప్ విజయవంతంగా పూర్తయ్యాక రూ.50 లక్షల సీటీసీ పొందనున్నట్టు తెలిపారు. మరో ఇద్దరు విద్యార్థులు రూ.50 వేలతో ఇంటర్న్ షిప్ పొంది, అది పూర్తయ్యాక వారి వార్షిక వేతనం రూ.25 లక్షలకు పెరుగుతుందన్నారు. సెలిగో, పెగా సిస్టమ్స్ రూ.15 లక్షల వార్షిక వేతనం, ఫెడరల్ బ్యాంక్ రూ.14.12 లక్షలు, బాలెంట్ సర్వ్ రూ.12 లక్షలు, స్టోరబుల్ ఇండియా రూ.11 లక్షలు, ఇవే కాకుండా మరిన్ని సంస్థలు మంచి వార్షిక వేతనాలను గీతం విద్యార్థులకు ఆఫర్ చేసినట్టు పేర్కొన్నారు. ఈ అచీవర్స్ డేకి అతిథులుగా యాక్సెంచర్ టాలెంట్ అక్విజిషన్ ఉపాధ్యక్షుడు అమిత్ సిన్హా, ఎంపీహెచ్ఎస్ఎస్ ఇండియా క్యాంపస్ లీడ్ జాషువా డేవిడ్, అరబిందో ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అర్జుమన్ శరణ్, ఆర్ఏకే సెరామిక్స్ కార్పొరేట్ హెచ్ఆర్ హెడ్ టి.నీరజ్ కుమార్, ఎల్అండ్ టీ టెక్నాలజీ సర్వీసెస్ గ్లోబల్ డెలివరీ హెడ్ శ్రీనివాసరావు పట్నాల పాల్గొన్నారు. తొలుత, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అద్వితీ యమైన కృషి చేస్తున్న అధ్యాపకులను గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి అభినందించారు. గీతం కెరీర్ గైడెన్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ నాతి వేణుకుమార్ స్వాగతోపన్యాసం చేయగా, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.త్రినాథరావు నందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.సీతారామయ్య, పలువురు ప్రిన్సిపాళ్ళు, డైరెక్టర్లు-ప్రొఫెసర్ జి.శివకుమార్, డాక్టర్ మోతహర్ రెజా, డాక్టర్ బందన్ కుమార్ మిశ్రా, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, వివిధ కంపెనీలకు ఎంపికైన విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రేణుక ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్ట మహెూత్సవం





నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని కర్దనూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్ట మహెూత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొని.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పాండు, తాజా మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి, తాజా మాజీ ఉపసర్పంచ్ కుమార్, గౌడసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న కాట సుధా శ్రీనివాస్‌గౌడ్

అంతకుముందు ఈ విగ్రహా ప్రతిష్టాపనలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని.. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి ర్యాలీని జయప్రదం చేయాలి

ర్యాలీ కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రపంచ మేధావి, భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో మహార్యాలీ నిర్వహిస్తున్నట్టు అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ రామారావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం అంబేద్కర్ భవన్లో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. ఈనెల 14న ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డన్ నుంచి సాయంత్రం 4.30 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని.. జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పీఎస్ఆర్ గార్డెన్స్ నుంచి పాత బస్టాండ్ వద్దగల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఈ ర్యాలీ కి వివిధ గ్రామాలు తండాలు మండలాలల్లో ఉన్న పెద్దలు, యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు, మహిళలు, అధికారులు, మేధావులు, కవులు కళాకారులు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ నాయకులు దుర్గ ప్రసాద్, బి.అశోక్, రమని అనిల్, నాగరాజు, పవన్ కుమార్, నందకిషోర్, గంగేరి శ్రీహరి, సుమన్, రాజు నాయక్, ప్రమోద్ ,గోపాల్ నాయక్, యాదగిరి, బాలరాజు, సిహెచ్ రాజు, మురళి, దండు ప్రభు, డేవిడ్, ప్రదీప్ కుమార్, టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శేరిపల్లిలో సొసైటీ సబ్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధి గ్రామమైన శేరిపల్లిలో శుక్రవారం సొసైటీ వరి ధాన్యం కొనుగోలు సబ్ సెంటర్‌ను మదూర్ సీఈవో కృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం రైతుల పక్షాన ఉండి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ కు రూ.2203, బి గ్రేడ్ కు రూ.2183లకే వడ్లు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఇన్చార్జి చింతల మహేష్, రైతులు కందరి శ్రీనివాస్, చింతల మైసయ్య, బైరం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రాలేదని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-పాపన్నపేట

భార్య కాపురానికి రాలేదని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాపన్నపేట మండలం మల్లంపేట గురువారం రాత్రి చోటు చేసుకుంది. పాపన్నపేట ఎస్సై వివరాల ప్రకారం మల్లంపేటకు చెందిన తోడంగి మల్లేశం (35)కు యూసఫ్ పేటకు చెందిన లావణ్యతో వివాహం జరిగింది. మల్లేశం త్రాగుడుకు బానిసై తరచు భార్యతో గొడవ పడడంతో ఆమె పుట్టింటికి వెళ్ళింది. గ్రామ పెద్దలు చాలాసార్లు పంచాయతీ పెట్టి సర్ది చెప్పినా మల్లేశం తీరు మారలేదు. భార్య కాపురానికి రావడం లేదనే బాధతో మల్లేశం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృత్యునికి భార్య కూతురు ఉంది. మృతుని తల్లి రుక్కమ్మ ఫిర్యాదు మేరకు పాపన్నపేట ఎస్సై నరేష్ కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా హాస్పిటల్ తరలించారు.

భారీగా తరలివెల్లిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మనోహరాబాద్

కాంగ్రెస్ పార్టీ గజ్వేల్‌లో నిర్వహిస్తున్న పార్లమెంట్ స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశానికి తూప్రాన్, మనోహరాబాద్ మండలాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలివెల్లారు. ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు చిట్కుల్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అధిక సంఖ్యలో గజ్వేల్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రానున్న మెదక్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని కాంగ్రెస్ చేపడుతున్న ఆరు గ్యారెంటీలతో ప్రజలు ఆనందంగా ఉన్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేన్‌రెడ్డి, కావేరిగారి భగవాన్‌రెడ్డి, మహేష్, మన్నె ధర్మేందర్, రంగు గణేష్, వెంకట్‌రెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

పెద్దమ్మ తల్లి అందరిని చల్లగా చూడాలి

రఘునందన్ రావు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో గత మూడు రోజుల నుంచి పెద్దమ్మ ఉత్సవాలు జరుగుతున్నాయి. శుక్రవారం పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి మెదక్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుతో పాటు బిజెపి నాయకులు, జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, రామాయంపేట శంకర్ గౌడ్, ఎల్లా గౌడ్, నిజాంపేట బండారి ప్రశాంత్, రాజిరెడ్డి, హాజరై పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. పెద్దమ్మ తల్లికి కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పంజ బాబు రఘునందన్ రావుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి మండల ప్రజలందరినీ చల్లంగా చూడాలని కోరుకున్నానన్నారు. పాడిపంటలతో పశుసంపదతో మండల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పంజా బాబు, రెడ్డి రాకేష్, పున్న బాబురావు, పున్న వెంకటస్వామి, పంజా సత్తయ్య , జీపి స్వామి, పంజా గణేష్, మాసుల కరుణాకర్, గేరిగంటి బాబు, పంజా మహేందర్, జాల పోచయ్య, పంజ శ్రీనివాస్, మాసుల సిద్ధరాములు, జాల రవి, మాసుల నాగరాజు, మాసుల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

తాజా మాజీలు అందరూ మదన్ రెడ్డి వెంటే

నర్సాపూర్‌లో బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయం
మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి



నవతెలంగాణ-చిలిపిచేడ్

తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మదన్ రెడ్డి రెండు పర్యాయాలుగా నర్సాపూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి నిదర్శనంగా తీర్చిదిద్దారు. తాజా మాజీలు నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి వెంటే వస్తారని నర్సాపూర్ మార్కెట్ కమిటీ తాజా మాజీ డైరెక్టర్ పల్లోళ్ల నరసింహారెడ్డి అన్నారు. బూత్ స్థాయి నుంచి కార్యకర్తలు మదన్‌రెడ్డి వెంటే ఉన్నారన్నారు. వర్గపోరుతో సతమతం అవుతున్న రాజకీయ నాయకులు మరికొద్ది రోజుల్లోనే మదన్ రెడ్డి వెంట వస్తామంటున్నారన్నారు. నర్సాపూర్ ఓటర్ మహాశయులు సామాన్య కార్యకర్తల నుంచి బూతు స్థాయి కార్యకర్తల వరకు అందరూ టీడీపీ నుంచి బీఆర్ఎస్ పార్టీ వరకు పని చేసిన ప్రతి కార్యకర్త కాంగ్రెస్లోకి మదన్ రెడ్డి వెంటనే వస్తున్నారన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమన్నారు. కెసిఆర్ ఎంపీ టికెట్ ఇస్తానని మదన్ రెడ్డికి మోసం చేశారని, డబ్బున్న వెంకట్రాంరెడ్డికి ఎంపీ టికెట్ కట్టబెట్టారని మెదక్ ఎంపీ ఓడిపోవడం ఖాయమన్నారు. ప్రస్తుతం పదవులలో ఉన్నవారు మదన్ రెడ్డి ఇచ్చిన పదవులలోనే కొనసాగుతున్నారన్నారు. మదన్ రెడ్డి భిక్షతోనే నేడు పదవులు అనుభవిస్తున్న నాయకులు ఆయనపై బురద జల్లడం సమంజసం కాదన్నారు. కొందరు నాయకులు స్థాయిని మించి మాట్లాడుతున్నారని, వారు ఆత్మవిమర్శలు చేసుకోవాలన్నారు. రెండు పర్యాయాలుగా మదన్ రెడ్డి ఎమ్మెల్యే పదవి అనుభవించి కుల, మత భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఒక్కరికి పదవులు ఇచ్చారన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలి

మెదక్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ హవేలీ ఘనపూర్

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మండల పరిధిలోని బూరుగుపల్లి, వాడి, రాజుపేట్, కొత్తపల్లి, గాజిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించి ముందుగా గ్రామాల్లో తాగునీటి సమస్యపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలవకుండా నీటి సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పూర్తిస్థాయిలో కొనుగోలు రైతులకు అందుబాటులోకి వచ్చాయని, జిల్లాలో పండించిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆరోపణలు రాకుండా రైతుల నుంచి సమయానికి కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వరిధాన్యం కోతకు వచ్చినందున ఆయా ప్రాంతాల్లో రైతుల నుంచి వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 శాతం తేమశాతంపై రైతులకు అవగాహన కల్పించాలని, రైతులు నాణ్యత గల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడినంతగా టార్పాలిన్లు, గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాలుపంచుకొనే అధికారులందరూ అప్రమత్తంగా ఉండి కొనుగోలుకు ఎలాంటి సమస్య రాకుండా చూడాలని ఒకవేళ కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్య తలెత్తితే వెంటనే తెలియ చేయాలని ఆదేశించారు. వరిధాన్యం కొనుగోలు బాధ్యత సంబంధిత శాఖలదేనని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, ఫ్యాక్స్ సీఈవో సాయి, సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిస్తే బీజేపీకి తాకట్టు పెడతాడు

- బీఆర్ఎస్ అభ్యర్థి అవినీతి సొమ్ముతో గెలవాలని చూస్తున్నాడు
- బీఆర్ఎస్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు
- 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం
- నీలం మదుల గెలిపించి రాహుల్ గాంధీకి కానుకగా ఇవ్వాలి
- దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ





నవ తెలంగాణ-నర్సాపూర్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెడతాడని దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల్లో 14 ఎంపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంట్ స్థానంలో బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా పోటీలో నిలిపినందున ఈ ప్రాంతంలోని బీసీలు ఏకతాటిపై నిలబడి నీలం మధు ముదిరాజును గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అవినీతి సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తున్నారని, ఆయన చేస్తున్న కుట్రలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తిప్పికొట్టాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనన్నారు. బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు పరచలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనను ప్రజలు ఎంపీగా గెలిపిస్తే పార్లమెంటులో చర్చించి అధిక నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. మెదక్ ఎంపీ స్థానం నుంచి కాంగ్రెస్ అధినేత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ గెలుపొంది ప్రధానమంత్రి అయిన ఎంపీ స్థానం నుంచి తాను ఎంపీగా నిలబడే అవకాశం దక్కడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. బీసీ బిడ్డనైన తనను అందరూ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో మెదక్ ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మెదక్ పార్లమెంట్ మహిళా ఇన్చార్జి సుజాత, నాయకులు సువాసిని రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, నవీన్ గుప్తా, మల్లేశం, మణిదీప్, అశోక్, రిజ్వాన్, హంసి బాయ్ వినోద, రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయాలనుంది ఆశీర్వదించండి

- మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి



నవతెలంగాణ- కౌడిపల్లి

ప్రజా క్షేత్రంలో సేవ చేయాలనుంది ఆశీర్వదించాలని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రాయలపూర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం కౌడిపల్లి, కొల్చారం, చిలిపిచెడ్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి హాజరయ్యారు. కార్యకర్తలనుద్దేశించి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మెదక్ ఎంపీగా గెలిపిస్తే పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి నిరుపేదలకు ట్రస్టు ద్వారా సేవలందిస్తానని తెలిపారు. పీడిగా, జాయింట్ కలెక్టర్ గా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించానని, పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలతో అనుబంధం ఉన్నదని తెలిపారు సుదీర్ఘంగా మెదక్ గడ్డపై ఏడు సంవత్సరాలు వివిధ హోదాలలో నిజాయితీగా మచ్చలేని అధికారిగా పనిచేసి దేశంలో ఎక్కడా లేని విధంగా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపిస్తే మాజీ సీఎం కేసీఆర్, మాజీమంత్రి హరీష్‌రావుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. పివిఆర్ ట్రస్టు ద్వారా లావాదేవీలు ఆన్లైన్ చేసి వెబ్సైట్లో ఉంచడం జరుగుతుందన్నారు. విజయం సాధించిన వెంటనే 9 మాసాలలో ఏడు నియోజకవర్గాలలో 7 ఫంక్షన్ హాళ్లు నిర్మించి కేవలం ఒక్క రూపాయికే బిఆర్ఎస్ శ్రేణులకు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తన విజయానికి వెంకట్రాంరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. పరిపాలనపై మంచి అనుభవమున్న వ్యక్తి వెంకట్రామిరెడ్డి అని తెలిపారు వెంకట్రాంరెడ్డిని మెదక్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించడానికి అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్లపోచమ్మ జాతర ఉత్సవాలలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో మోహన్ రెడ్డి పూజారి శివప్ప ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, ఎంపీపీ రాజు నాయక్, సోంపేట ఎంపీపీ హరికృష్ణ, వైస్ ఎంపీపీ నవీన్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామాగౌడ్, నాయకులు శ్యాంసుందర్రావు, కాంతారావు, నాయకోటి లింగం పటేల్, దుర్గా రెడ్డి మహిపాల్ రెడ్డి జిల్లా కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ నాయకులు సింగయ్యపల్లి గోపి ఎంపీపీ మంజుల జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు సంజీవ్, అమర్ సింగ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ప్రతాప్ గౌడ్, రామాంజనేయులు, నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రముఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీల అమలులో సర్కార్ విఫలం

- బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి




నవతెలంగాణ-వెల్దుర్తి

హామీల అమలులో రాష్ట్ర సర్కార్ విఫలమైందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాలలోని ముఖ్య కార్యకర్తలతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గస్థాయి నాయకులతో పాటు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. గత ఎన్నికల్లో రాత్రింబవళ్లు కష్టపడి తనకు భారీ మెజార్టీ ఇచ్చిన వారికి రుణపడి ఉంటానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ప్రతి కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరిస్తానన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి అక్కున చేర్చుకుంటానన్నారు. మెదక్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. పార్లమెంట్ అభ్యర్థి విజయం రానున్న జెడ్పిటిసి, ఎంపీపీ, సర్పంచి, ఎన్నికలకు బాసటగా ఉంటుందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు కొనసాగుదామన్నారు.మెదక్ పార్లమెంట్ బి ఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలలో ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోతున్నారన్నారు. తాను కలెక్టర్ హోదాలో ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసి అందరి మన్ననలను పొందానన్నారు. ఒక ప్రాంతానికి మాత్రమే ప్రభుత్వ అధికారిగా పని చేశానన్నారు. ఇప్పుడు మాత్రం మెదక్ పార్లమెంటు ప్రజలకు సేవ చేయడానికి వచ్చానని, ఆదరించి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనను భారీ మెజార్టీతో గెలిపించుకుంటే పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించడానికి ట్రస్టు ప్రతి నియోజకవర్గంలో ప్రారంభించి ఉచితంగా పుస్తకాలను అందజేసి కోచింగ్‌లను ఇప్పిస్తానన్నారు. నిరుద్యోగ యువతీ యువకులను అక్కున చేర్చుకొని వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి జాబ్ మేళ నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల కోసం ఓ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి ఉచిత వివాహాల కోసం తోడ్పాటు అందిస్తానన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి ఉమ్మన్నగారి దేవేందర్ రెడ్డి మాట్లాడారు. ప్రస్తుత మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని అన్ని రకాల పనులను చేయించుకుందామన్నారు. వెల్దుర్తి పిఎసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి వెంకటరామిరెడ్డితో సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమేష్ గౌడ్ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ శివంపేట ఎంపీపీ హరికృష్ణ ఎంపీటీసీ మోహన్ రెడ్డి ప్రతాప్ రెడ్డి సింగేపల్లి గోపి మాసాయిపేట మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి కోదండ కృష్ణ గౌడ్ తోట నరసింహులు పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్ చందర్ ఆయాగ్రాముల తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.



చిట్యాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



నవ తెలంగాణ-మెదక్ టౌన్

ఫ్రీ లీగల్ ఎయిడ్"కి సంబంధించి న్యాయ విజ్ఞాన సదస్సు చిట్యాల గ్రామంలో నిర్వహించారు. లోక్ అదాలత్ గురించి వివరించారు. అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కరుణాకర్ అడ్వకేట్ మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ అంటే ఏమిటి పోలీస్ వారికీ ఏ విధంగా రిపోర్ట్ చేయాలి, పోలీస్ వారు రిపోర్ట్‌ను నిర్లక్ష్యంగా తీసుకోకపోతే ప్రైవేట్ కంప్లైంట్ ఏ విధంగా కోర్టులో వేయవచ్చు, న్యాయం ఏ విధంగా పొందవచ్చనే విషయాలను తెలిపారు. ప్రామిసరి నోట్ ఏ విధంగా వ్రాసుకోవాలి, కాల వ్యవది గురించి తెలియజేశారు. విక్రయ ఒప్పంద పత్రం అంటే ఏమిటి, ఏ విధంగా వ్రాసుకోవాలి, కాల వ్యవది గురించి తెలియజేసి రెగ్యులరేషన్ యాక్ట్ సెక్షన్ 17, ఫోక్సో యాక్ట్ గురించి తెలియచేశారు. ఈ సదస్సులో కన్స్యూమర్ ప్రొడక్షన్ యాక్టు 1986లో అమలులోకి వచ్చిందని తెలిపారు. వినియోగదారుల చట్టం, విత్తన చట్టం గురించి వివరిస్తూ రైతులు విత్తనాలు కొన్నప్పుడు వాటికి సంబంధించిన రసీదులు తీసుకోవాలని, విత్తనాలకు సంబంధించిన బ్యాగులను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. తద్వారా దిగుబడి సరిగ్గా రాకపోతే వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించవచ్చని వివరించారు. లోక్ అదాలత్, బాలల హక్కులు, సంరక్షణ, సీనియర్ సిటిజన్స్ యాక్ట్, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. పరస్పర ఒప్పందంతో లోక్ అదాలత్‌లో సమస్యలు సత్వరమే పరిష్కరించబడతాయని వివరించారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిద్దా గౌడ్ మాట్లాడుతూ భూమి యజమాని హక్కులు, విత్తన చట్టముల లాభము ఉపయోగాలు, వినియోగదారుల హక్కుల చట్టము, బాల్య వివాహల వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. జాతీయ లోక్ అదాలత్ నందు భూమికి సంబంధించిన కేసులు, రోడ్డు ప్రమాదం కేసులు, ఆస్తి తాగాదా కేసులు, బ్యాంకు కేసులు, భార్య భర్తల కేసులు రాజీ మార్గంలో పరిష్కరించుకునే సౌకర్యం ఉంటుందన్నారు. ఈ సదస్సులో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ మెదక్ సిద్ధాగౌడ్, సిద్దిరాములు, చిట్యాల పంచాయతీ కార్యదర్శి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE Pril DIST & SESSION'S JUDGE AT: KAMAREDDY
O S.No. 07 of 2022

Between:
Durgam Sriram Kumar ...Petitioner
And
Durgam Rama kistaiah and others ...Respondent

To
Nagurwar Chandra Shekar
S/o.Dattatriya aged: 34 Years
Occu: Pri Employee R/o Plot.No. 213, Raghavendra Colony, Beeramgud, Ramchandrapuram, Medak Dist(TG).

Whereas the Plaintiff above named filed the above suit for Partition and Separate Possession and Declaration of Regd Sale Deeds are Null and Void in respect of Suit Schedule Property, several times summons/Notices were sent to you, but the same were returned un-served and the said Hon'ble Court has ordered for paper publication for service of Summons upon you, and the same is Posted to **30-04-2024 at 10-30 AM** in Hon'ble Pril Dist Court at; Kamareddy for Your appearance.

Therefore you are hereby informed to appear before the said court on the said date of hearing by person or through pleader, failing which the matter will be determined in exparte.

// BY ORDER OF THE COURT //
Sd/-
P.Rathnakar Rao
Advocate,
Kamareddy
No. 5-4-6, SAI BAGH,
KAMAREDDY-500 111.
Cell: 9393009414

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి



నవతెలంగాణ- మిరు దొడ్డి

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన అక్బర్ పేట - భూపల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన ఎద్దు నరసింహులు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. ఇంట్లో విద్యుత్ మరమ్మత్తులు చేస్తున్న సమయంలో నరసింహులకు షాక్ రావడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు దుబ్బాక ఆసుపత్రికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. నర్సింలు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

నగదుని స్వాధీనం చేసుకున్న పోలీసులు



నవతెలంగాణ-వర్గల్

ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.76,640 రూపాయల నగదుని తీసుకెళుతున్న ఓ వ్యక్తి నుండి పోలీసులు అట్టి నగదును స్వాధీనం చేసుకున్నారు. గౌరారం ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం గౌరారం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా రాజపేట మండలం, లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన ఓ డ్రైవర్ వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.76,640 రూపాయల నగదు లభించిందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదును ఎలక్షన్ సెల్ కు అందజేసినట్లు తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50,000 రూపాయలకు మించి ఎక్కువ నగదుని తీసుకెళ్ళొదని సూచించారు.

జగదీష్ మృతి పట్ల హరీశ్‌రావు సంతాపం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ముంద్రాయి గ్రామానికి చెందిన యువజన విభాగం అధ్యక్షులు, క్రికెట్ టీమ్ కెప్టెన్ జగదీష్ మృతి పట్ల మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని తెలియ జేశారు. జగదీశ్ మృత దేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. శోక సంద్రంలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చారు. జగదీశ్ కుటుంబానికి అండగా ఉంటానన్నారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్ల సోమిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగంగౌడ్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు గోవిందారం రవి, నార్లపురం రాంమోహన్, మాజీ సర్పంచ్ బెంద్రం కమలాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుండెల్లి రాజయ్య హాజరైనారు.

వాహనాల తనిఖీలో నగదు పట్టివేత



నవతెలంగాణ -నంగునూరు

సిద్దిపేట- హన్మకొండ జాతీయ రహదారిపై నంగునూరు మండలం ముంద్రాయి స్టేజ్ వద్ద శుక్రవారం వాహనాల తనిఖీలో రూ.1,10,000 నగదును పట్టుకున్నట్టు రాజగోపాల్ పేట ఎస్సై యు.భాస్కర్ రెడ్డి, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం సభ్యుడు ఏల యాదగిరి తెలిపారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం టెంకంపేట గ్రామానికి చెందిన బయ్యారం ఆంజనేయులు తన అశోక్ లీలాండ్ వాహనంలో లక్ష పది వేలు నగదును తీసుకెళుతున్న క్రమంలో స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆ డబ్బులను కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్ డిపాజిట్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికల నిబంధనల ప్రకారం యాభై వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు ఉంటే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. సరైన ఆధారాలు తీసుకువచ్చి నగదు తీసుకెళ్లవచ్చాన్నారు.

దుద్దెడ నల్ల చెరువులో ఏడు నెమళ్లు మృతి



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడ నల్లచెరువు ప్రాంతంలో ఏడు నెమళ్లు మృతి చెందాయి. శుక్రవారం ఓ రైతు పశువులకు నీళ్లు తాగించడానికి వెళ్లినగా నెమళు కింద పడిపోయి ఉన్నది. అది చూసి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే ఫారెస్ట్ బీట్ అధికారి చందు సంఘటన స్థలానికి చేరుకున్నాడు. అప్పటికే ఆరు మృతిచెందగా ఒకటి తీవ్ర అస్వస్థతతో ఉంది. దానిని వెంటనే దుద్దెడ వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేసిన కొద్దిసేపటికి మృతి చెందింది. విష గుళికలు తినడం వల్లనే చనిపోయి ఉంటాయని ఉంటాయని భావిస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు పంచనామ నిర్వహించి చనిపోయిన నెమళ్లను అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి ఖననం చేశారు.

బాలల కథా సంకలనానికి పాఠశాల విద్యార్థిని కథ ఎంపిక



నవతెలంగాణ - కొండపాక

కొండపాక మండలం సిరిసినగండ్ల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎర్ర శ్రావణి రాసిన ఈర్ష్య అనే కథ బాలల కథా సంకలనానికి ఎంపికైంది. తెలంగాణ సారస్వత పరిషత్తు బాలల కథా సంకలనం కోసం విద్యార్థుల నుంచి కథలను ఆహ్వానించింది .అందులో పాల్గొన్న శ్రావణి రాసిన కథ ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెద్దివిఠల్ తెలిపాడు. కథలు రాయడానికి ప్రోత్స హించిన తెలుగు ఉపాధ్యాయుడు మహేందర్ రెడ్డి ఇతర ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థినిని పాఠశాల హెచ్ఎం అభినందించాడు.

పరిస్థితి విషమించి వృద్ధురాలు మృతి

- అనారోగ్యంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం



నవతెలంగాణ-బెజ్జంకి: చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఇబ్బిరెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ఇబ్బిరెడ్డి కాంతవ్వ(85) తన కుమారుడు, కోడలుతో కలిసి జీవనం సాగిస్తోంది. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడు తూ మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మేరుగైన చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతురాలి కుమరుడు బాల్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ క్రిష్ణారెడ్డి తెలిపారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చైర్మన్



నవతెలంగాణ-గజ్వేల్: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిదిలో 9వ వార్డ్‌కు చెందిన మంగలి శ్రీ రామ్ నర్సింలు కాలికి గాయమై హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న. రాజమౌళి గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట సాయి, భాను, వేణు, రామచంద్రం, కృష్ణ, బాల్ నర్సు, నర్సింగ రావు, స్వామి ఉన్నారు.

కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టే



- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు
- రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

నవతెలంగాణ-సిద్దిపేట: కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శుక్రవారం కొండ భూదేవి గార్డెన్‌లో నిర్వహించిన సిద్దిపేట పట్టణ కార్యకర్తల సమావేశానికి హాజరైన హరీశ్ రావు హాజరై మాట్లాడారు. మనం పదేళ్ళు పాలించినం, వాళ్ళు వచ్చి నాలుగు నెలలు కాలేదని ఇంతలోనే ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. సిద్దిపేటలో సగం కట్టిన వెటర్నరీ కాలేజీని రద్దు చేసి కొడంగల్‌కు తరలించుకు పోవడం సీఎం రేవంత్‌రెడ్డి తగదన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అని గంభీర ఉపన్యాసాలు ఇచ్చారన్నారు. ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదన్నారు. పని లేదని అన్నారు. బీజేపీ పేదలకు, తెలంగాణకు వ్యతిరేకమైన పార్టీ అని పేర్కొన్నారు. సిలేరును లాక్కుని మనకు అన్యాయం చేసిన పార్టీ అని అన్నారు. పదేళ్లలో బీజేపీ చేసిన ఒక్క మంచి పని ఉందా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని రేవంత్ రెడ్డి బురజ చల్లడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై తెలంగాణలో బీఆర్ఎస్ లేకుండా చేయాలనే కుట్ర పన్నుతున్నరన్నారు. రఘునందన్ రావు ఇంటికి రెండెడ్లు, నిరుద్యోగ భృతి ఇస్తానని, రైలు తెస్తానని అబద్ధాలు చెప్పి ఉప ఎన్నికల్లో గెలిచిండన్నారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని తెలిపారు. సిద్దిపేట ప్రజలు చీము నెత్తురు ఉన్నోళ్ళమని, మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మోస పోదామా అని అడిగారు. రేవంత్ రెడ్డి సిద్దిపేటలో వివిధ అభివృద్ధి పనులు, రోడ్లుకు రూ.150 కోట్లు రద్దు చేసిండని తెలిపారు. సిద్దిపేట అంటే ప్రత్యేక గౌరవం ఉందని, ఆ ప్రత్యేకతను మరో సారి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించుకొని చాటుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, నాయకులు గుండు భూపేష్, నాయకం లక్ష్మణ్, సాయిరాం, మోయిజ్ , వజీర్, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

అపోహాలొద్దు పరిశ్రమ నిర్మాణంలో భాగాస్వాములవ్వండి

- ప్రజలకు ఇథనాల్ పరిశ్రమ యాజమాన్యం విజ్ఞప్తి
- శంకుస్థాపనపై అయా గ్రామస్తుల అందోళనకు యత్నం
- పోలీస్ పహారా మధ్య నిర్మాణానికి శంకుస్థాపన







నవతెలంగాణ-బెజ్జంకి

ఇథనాల్ పరిశ్రమ నిర్మాణంపై ఎవ్వరికీ అపోహాలొద్దని, పరిశ్రమ నిర్మాణంలో అందరూ భాగాస్వాములవ్వాలని నర్సింహులపల్లి, ముత్తన్నపేట గ్రామాల ప్రజలకు యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. శుక్రవారం మండల పరిధిలోని పోతారం శివారులో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి యాజమాన్యం పోలీస్ పహారా మధ్య శంకుస్థాపన చేసింది. అంతకు ముందు యాజమాన్యం పరిశ్రమ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని సమాచారం తెలుసుకున్న నర్సింహుల పల్లి, ముత్తన్నపేట గ్రామస్తులు అందోళన చేయడానికి యత్నించగా పోలీసులు అడ్డుకుని ఎక్కడ వారిని అక్కడే నిర్బంధించారు. యాజమాన్యం అయా గ్రామాల రైతులతో చర్చలు నిర్వహించింది.

మేము మీతో పాటు ఇక్కడే జీవనం సాగిస్తాం

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం చేపడుతున్నామని, పరిశ్రమ వల్ల వాతావరణం, భూగర్భ జలాలు, రైతులు సాగు చేసే భూములకు, పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లదని నర్సింహుల పల్లి, ముత్తన్నపేట గ్రామాల గ్రామస్తులకు యాజమాన్యం ప్రతినిధులు సూచించారు. మీతో పాటు మేము ఇక్కడే జీవనం సాగిస్తామన్నారు. పరిశ్రమ నిర్మాణంపై అపోహలున్న అయా గ్రామాల గ్రామస్తులు ఇతర ప్రాంతాల్లో నిర్మించిన నిర్మాణాలను సందర్శించేల ఏర్పాట్లను చేస్తామని యాజమాన్యం సూచించారు.

వెంకట్రామారెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేద్దాం



నవతెలంగాణ- దుబ్బాక

బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి పరిపాటి వెంకట్రామారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేపీఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఉప సర్పంచ్ పర్స దేవరాజు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే ప్రైవేటు క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ దుబ్బాక మండల యూత్ ఇంచార్జి అంబటి జగన్ గౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఈనెల 13 న దౌల్తాబాద్ మండల కేంద్రంలోని వీఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించ తలపెట్టిన "యువ గర్జన సభ"కు దుబ్బాక మండల పరిధిలోని అన్ని గ్రామాల యువత, సోషల్ మీడియా ఇంచార్జీలు, కన్వీనర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ మార్గదర్శకాలు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దుబ్బాక మండల యూత్ నాయకులు పున్న శివ, ఎల్లమల నిఖిల్ రెడ్డి, మల్లుగారి ప్రేమ్, మర్కంటి నవీన్, శ్రీరామ్ రామకృష్ణ ప్రభు, బైకరి పర్శరాములు, దప్పు శేఖర్, పొలబోయిన గణేష్ గౌడ్, పెద్ద గుండవెల్లి నవీన్, సాయి రెడ్డి, సతీష్, రాజు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-కొండపాక : కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ప్రజల్ని నయవంచన చేసిందని బీఆర్ఎస్ నాయకులు, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ట్రస్ట్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు. కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం జర్నలిస్టులతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో అభివృద్ధి మరిచి ప్రతిపక్ష నాయకులపై దుమ్మెత్తి పోయడానికి సరిపోయిందని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు అమలులో విఫలమయ్యారన్నారు. రైతు రుణమాఫీ, రైతు బంధు, ఆసరా పింఛన్ లాంటివి ఏవి అందలేదని పేర్కొన్నారు. ప్రజలకు ఆశ చూపి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంపై ప్రజలకు అప్పుడే విసుగు వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు జిర్రరాజు చింతల యాదగిరి, సున్నం భాస్కర్, మల్లికార్జున్ భాస్కర్, అజయ్ స్వామి, నాగరాజు, చందు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు గుర్తింపు లేదు



నవతెలంగాణ-రాయపోల్: బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోతుందని ఎన్నికలప్పుడు మాత్రమే కార్యకర్తలు అవసరమున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల బాధ్యులు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు గల్వ సందీప్ రెడ్డి, చుంచనకోట మహేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఏ కార్యక్రమం జరిగిన సమాచారం కార్యకర్తలకు ఇవ్వడం లేదన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండలంలో పర్యటించిన సమాచారం లేకపోవడం కార్యకర్తలలో ఆందోళన కలిగిస్తుందన్నారు. సుదీర్ఘకాలంగా పార్టీలో పనిచేస్తున్న వారికి అవకాశాలు రావడంలేదన్నారు. పదవులు ఉన్నవారికే మళ్లీ అవకాశాలు ఇస్తున్నారని పార్టీ కోసం శ్రమిస్తున్న వారికి అవకాశం దక్కకుండా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. పార్టీ పరిస్థితుల గురించి జిల్లా అధ్యక్షులు సుజాత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రస్తుతం ఉన్న గ్రామ, మండల కమిటీలను మార్పులు చేసి నూతన కమిటీలు ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇషాక్, నవీన్ స్వామి, నాగరాజు, సందీప్, భాను, రవి, అరుణ్ పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ నగదు



నవతెలంగాణ-చేర్యాల

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్త్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టు వద్ద శుక్రవారం తెల్లవారు జామున ఎస్ఐ ఓడాటి దామోదర్‌తో కలిసి చేర్యాల సీఐ ఎల్. శ్రీను వాహనాలను తనిఖీ చేస్తుండగా రూ.లక్షా 60 వేల నగదును ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న డబ్బులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రూ. 50 వేలకు మించి తీసుకెళ్తే వాటికి సంబంధించిన ఆధారాలు చూపించాలని తెలిపారు.

యువ గర్జన ను విజయవంతం చేయాలి.

నవతెలంగాణ-తొగుట

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం దౌల్తాబాద్‌లోని వీఆర్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించే యువ గర్జన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు జీడిపల్లి రాంరెడ్డి, యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామ్ రెడ్డి హాజరవుతారన్నారని తెలిపారు. మండలంలోని యువత, విద్యార్థి, సోషల్ మీడియా విభాగం ప్రతినిధులు బైక్ ర్యాలీ ద్వారా ఉదయం 10 గంటలకు దౌల్తాబాద్‌కు పెద్ద ఎత్తున బయలు దేరి రావాలని కోరారు.

రైతు బజార్ వద్ద చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని రైతు బజార్ వద్ద చలివేంద్రం ప్రారంభించినట్లు జోన్ చైర్మన్ చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దాత ఉప్పల శ్రీనివాస్ (కుంకుమ) సహాయంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతు బజారుకు నిత్యం వేలాది సంఖ్యలో కొనుగోలుదారులు వివిధ గ్రామాలకు చెందిన రైతులు వస్తుంటారని అన్నారు. వారి దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రం ఉపయోగుడుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా ఇతరులకు సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంప కృష్ణమూర్తి, శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షుడు చకిలం రవి, పి ఆర్వో సోమ దుర్గయ్య , లింగం, అర్వపల్లి హరి కిరణ్, శివసంతోష్, వాసవి మిత్రులు పాల్గొన్నారు

ఓటు నమోదుకు 15 వరకు అవకాశం

నవతెలంగాణ-దుబ్బాక

ఓటు నమోదు, మార్పులు చేర్పులకు ఈనెల 15 వరకు అవకాశం ఉందని, ఇప్పుడు ఓటు పొందిన వారికి మే నెలలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం ఉంటుందని దుబ్బాక తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు 2006 మార్చి 31లోపు పుట్టిన వారంతా అర్హులన్నారు. 18 ఏళ్లు నిండి దరఖాస్తు చేసుకోని వారు ఈ నెల 15 వరకు తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు గల్లంతయిన వారు, అర్హత ఉండి నేటికీ ఓటు హక్కు పొందని వారు ఫారం -6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఓట్లడిగే హక్కు లేదు



నవతెలంగాణ-మర్కుక్

అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని జగదేవపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు అన్నారు. శుక్రవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ అమలుకు నోచని అబద్దపు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లబ్దిపొందిన వారిని ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయం మనుకోవాలని హితవు పలికారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. ఆరు గ్యారంటీలలో ఒకటో, రెండో అమలు చేసి గొప్పలు చెప్పడం కాదని, రెండు లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. వరి పంటకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇస్తామని హామీనిచ్చి అమలు చేయకుండా రైతులను ఎందుకు మోసం చేశారని నిలదీశారు. మెదక్ పార్లమెంటు లో బీఆర్ఎస్ జెండా ఎగర వేయడం ఖాయమన్నారు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సీపీఐఎంను గెలిపించండి



నవతెలంగాణ-మద్దూరు

నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సీపీఐఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ గెలపు కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవి కోరారు. శుక్రవారం దూలిమిట్ట, జాలపల్లి గ్రామాల్లో సీపీఐఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చొప్పరి రవికుమార్ హాజరై మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికలు దేశ భవిష్యత్తును మార్చే విషయంలో కీలకం కానున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో అవినీతిపరులు, మతోన్మాదులను చిత్తుగా ఓడించాలన్నారు. దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు అప్పగించి ప్రజలపై అనేక భారాలు మోపుతున్న బీజేపీని ఓడించడం ద్వారానే దేశానికి మేలు చేకూరుతుందన్నారు. నిత్యం ప్రజా సమస్యలే అజెండాగా రైతులు, కార్మికులు, పేద ప్రజల అభ్యున్నతికై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐఎం అభ్యర్థి ఎండి జాంగిర్ గారిని గెలిపించాలన్నారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కొల్లగొడుతూ రైతులను, విద్యార్థులను, యువతను, మహిళలను, పేద ప్రజలను విస్మరించిన బీజేపీకి తగిన గుణపాఠం నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం నాయకులు పోతిరెడ్డి రాజు, సత్యనారాయణ, డి మల్లయ్య, చొప్పరి ప్రసాద్, కాశి రాములు, స్వామి శ్రీనివాస్, బాలయ్య, బుచ్చయ్య, వెంకట్ రెడ్డి, కనకయ్య,రమేష్ పాల్గొన్నారు.